# ★ పరివర్తనము ★

శ్రీమతి అలివేలుమంగ తాయారు

రమేషుని భార్య విజయ, ఇంటి పనులలో నిపుణురాలు. భర్త యొక్క కనుసన్నలలో మెలంగునది. ఎక్కువ ఆలోచన పరురాలు. మధుర భాషిణి. ధర్మమనిన మిక్కిలి ఇష్టము. కాని సౌందర్య విహీనురాలు అగుటచే భర్త కంటికి ముల్లువలె గ్రుచ్చుకొనుచుండెడిది.

రమేషు మద్రాసులో ఒక పెద్ద కంపెనీలో పని చేయుచున్నాడు. అతనికి జీతము కూడా చాలా దొరుకుచున్నది. కాని అతడు సుఖముగా లేడు. దీనికి కారణము విజయ. వివాహమునకు ముందు కాలేజీలో చదువుచున్నప్పుడు అతను క్రొత్త క్రొత్త ఆలోచనా సామ్రాజ్యములో ఊరేగుచుండెడి వాడు. వివాహమైన తరువాత అతని ఆలోచనా సామ్రాజ్యం మట్టిలో కలసి పోయినది. మొదట ఇంటి వారందరు పెండ్లి విషయములో బలవంతం పెట్టినప్పటికి రమేషు ఒప్పుకొనలేదు. ఆఖరుకు రమేషు తండ్రి చాల బలవంతం మీద విజయను అతని మెడకు చుట్టినాడు. రమేషు మనస్సు విరిగి పోయినది. వివాహమైన తరువాత రెండు సంవత్సరములు గతించినవి. అయినప్పటికి విజయను తన వెంట తీసుకొని వెళ్ళుటకు ఇష్టపడలేదు. విజయ మామగారి ఇంటిలోనే యున్నది. విజయమీద రమేషు ఉదాసీనతను చూచి అతని తండ్రి ఒకనాడు విజయను తీసుకొని మద్రాసు వెళ్ళెను. తన మనుమరాలు కమలనుగూడా వెంబడి తీసుకొనివచ్చి విజయకు సహాయముగా నుండునని వదలి వెళ్ళెను. రమేషు మనస్సు విజయనుచూచి అసహ్యముతో నిండెను. కాని తండ్రి ఎదుట ఏమియు అనుటకు నోరు రాలేదు. అతడు విజయ తన జీవితమంతయు నాశనము చేయునని అనుకొనెను. పాపము విజయ ఏమిచేయును? ఆమె రమేషుని దేవుడనుకొను చుండెను. అతని సేవచేయుట కొరకామె యువ్విళ్ళూరుచుండెను. కాని రమేషు ఆమెతో మాటయైనను మాట్లాడడు.

కమల 18 సంవత్సరముల బాలిక. ఆమె రమేషునకు పెద్ద అక్క కూతురు. రమేషు యింట్లో ఏది మాట్లాడినా ఈ బాలికతోనే. విజయకు అతని ఎదుటకు వచ్చుటకుగూడా అవకాశం లేదు. పతిని సంతోషింప చేయుటకు ఆమె వివిధ రకాల ప్రయత్నములు చేయును. అవి అన్నియు నిష్ఫలములు. అతనిని ప్రసన్నుని చేసుకొనుటకై నానా విధములైన శృంగారము చేసికొనును. అప్పటికీ అతనికి దూరముగనే యుండును భర్తయొక్క మధురమైన నవ్వుకొరకు, అతని పెదవులనుండి వెడలు తీయని శబ్దముకొరకు ఆమె హృదయ కవాటములు తెరచుకొని వేచియుండును. ఇది యంతయు సౌందర్య విహీనతచే కలిగినది. ఆమె భర్తకు తన మీద ప్రేమ యుండవలయునని కోరుకొనును. ఆమె దీని కొరకు లెక్కలేనటువంటి ప్రయత్నములు చేయును. విజయ ఈ ప్రయత్నములలో ఓడిపోయి విచార సముద్రములో మునుగును.

ఆరోజున సాయంకాల సమయము. రమేషు ఆఫీసునుండి అప్పుడే వచ్చెను. కోటు విడిచి మేకుకు తగిలించెను. మరియు ఒక దీర్ఘనిశ్వాస తీసుకొని కుర్చీలో కూర్చుండెను. ప్రతిరోజు అతను రావటముతోనే కమలవచ్చి టీ తెచ్చిఇచ్చును. కాని ఈ రోజున కమల రాలేదు. రమేషు కొంచెము సేపు ఆమె రాకకై నిరీక్షిస్తూ కూర్చున్నాడు. అప్పటికిని ఆమె రాలేదు. రమేషునకు కోపం వచ్చినది. అతను పెద్దగా పిలిచాడు "కమలా!" అని. ఇంతలోనే విజయ గది బయట నిలుచుని భయపడుతూ "కమలకు ఇవ్వాళ జ్వరము వచ్చినది, ఆమె మనస్స్పృహలో లేదు. ఊరకే పలవరించుచున్నది" అనెను. రమేషు ఒక క్షణము భయపడెను. కాని అతను విజయ వైపు చూడనన్నా చూడలేదు. విజయకు ఈ వ్యవహారము క్రొత్తది కాదు. ఇది ప్రతిరోజు జరిగే నాటకమే! ఆమె తొందరగా అక్కడనుంచి కదలిపోయెను.

కమలయొక్క జ్వరము సంగతి రమేషుని కొంచెము భయపెట్టెను. అతను తిన్నగా లోపలికి వెళ్ళెను. కమల ఒళ్ళు తెలియకుండా మంచము మీద పడుకొని యుండెను. అతను కొంచెముసేపు ఆమె దగ్గర కూర్చుని తిరిగి బయటకు వెళ్ళెను. అతను వెంటనే డాక్టరును పిలువవలెనని అనుకొనెను. కాని, ఇంకను జీతము రాలేదు, దగ్గర రూపాయలు లేనందున, డాక్టరుకు ఫీజు ఎట్లా ఇవ్వవలెనని ఊరుకొనెను. తిరిగి రాత్రికి అతను ఇల్లు చేరుకొనెను. అప్పటికికూడా కమలయొక్క జ్వరము తగ్గలేదు. ఇంకా ఎక్కువైనది. విజయ కమలవద్ద కూర్చుని యున్నది. రమేషు తన గదిలోనికి వచ్చెను. అతనికి తన మేజామీద ఒక కవరు కనుపించెను. ఎక్కువ సంతోషముతో దానిని విప్పెను. దానిలో పదిరూపాయల మూడునోట్లు కలవు. మరియు ఒక ఉత్తరముకూడా పెట్టియుండబడెను. రమేషు ఆశ్చర్యముతో దానిని చదివెను. ఉత్తరంలో సుందరమైన అక్షరములలో ఈ విధముగా వ్రాయబడి యుండెను.

ప్రాణపతీ !

నేను ఈరోజున సాహసించి ఈ ఉత్తరం వ్రాయుచుంటిని, నాయొక్క తప్పును క్షమించండి. మీతో మాట్లాడు భాగ్యము నాకు ప్రాప్తి లేక పోవుటచే ఈ ఉత్తరం ద్వారా మీతో నామనస్సులోని మాట చెప్పుచున్నాను. కమల జ్వరముచూచి నాకు భయము వేయుచున్నది. ఆమెను ఏ డాక్టరుకైనా చూపించుట అత్యవసరము. మీయొక్క జీతంరానందున మీదగ్గర డబ్బు ఉండదని తెలిసి నాన్నగారుయిచ్చుట వచ్చినప్పుడు నాకిచ్చిన ఈరూపాయలు మీకిచ్చినాను. తొందరగా మీరు డాక్టరుని పిలుచుకొనిరండి. మీయొక్క క్షమార్పణ అడుగు... మీ .. విజయ.

రమేషు ఉత్తరమును పూర్తిగా చదివెను. ఈ ఉత్తరం రమేషుని మనస్సును కలచివైచినది. విజయయొక్క ఉదార స్వభావమునుచూచి అతనికి ఆశ్చర్యము వేసినది. అతడు మనస్సున ఈ విధముగా ఆలోచించుకొనుచుండెను. "అయ్యో! నేను విజయను ఎంత కష్టపెట్టుతుంటిని." అని అతను ఈక్షణమే వెళ్ళి విజయను క్షమించమని అడుగవలయునని అనుకొనెను. కాని సంకోచము ఈ విధముగా చెయ్య నివ్వలేదు. అతను పక్కమీద పడుకొనెను. కాని నిద్రపట్టలేదు. ఏమో, ఎప్పుడో అతని రెప్పలు మూసుకొనినవి.

కమల జ్వరము ఎక్కువయ్యెను. ఆమెకు స్మారకము లేదు. రమేషు చాలా భయపడుచుండెను. అతను డాక్టరు దగ్గరకువెళ్ళెను. డాక్టరువచ్చి మందు ఇచ్చి వెళ్ళిపోయెను. కాని కమల జ్వరము తగ్గలేదు. విజయ కమల వద్దనుండి కదులుటలేదు. ఆమె దుఃఖమును చూచువారెవ్వరునులేరు. ఆఖరుకు ఆమె ఉండబట్టలేక ఏడుస్తూ రమేషు దగ్గరకు వెళ్ళి "మీరు కమల తల్లికి వైరు ఇవ్వండి. నాకు చాలా భయము వేయుచున్నది" అనెను. రమేషు జవాబివ్వలేదు. వినియు కూడా విననట్లుండెను. విజయయొక్క దుఃఖము కట్టతెగి ప్రవహించు నదివోలె అయినది. ఆమె బిగ్గరగా ఏడుస్తూ "మీహృదయమున ఇప్పటికి కూడా దయలేదా! ఇటువంటి విపత్తులో గూడా ఇంత నిర్దయ ఎందులకు? నేను కురూపిని. దీనిమూలముగ మీరు నేనుహృదయవిహీనననుకొనుచున్నారా? నేను అందమైన దానను కాను. దీనిలో నాతప్పేమి?" కోపముతో ఈమాటలు అని ఇంకను వెక్కి వెక్కి ఏడ్చెను. రమేషు దీనిని చూడలేకపోయెను. అతని హృదయము పశ్చాత్తాపముతో నిండి యుండెను. అతను తనయొక్క నిర్దయను తెలిసుకొనెను. అతను విజయతో మాట్లాడవలయుననుకొని విజయా! నన్ను క్షమించు అని అనబోవుచుండగా స్పృహ లేనటువంటి కమల కన్నులు తెరచెను. ఆమె అత్తమామలను చూచెను. పెదవుల మీద చిరునవ్వు నాట్యము చేసెను. రెండవక్షణము లోనే శరీరము చల్లబడినది. రమేషు పిచ్చివాడై పోయెను. అతను తన అక్కకు ఏమిజవాబు చెప్పును? అతని దుఃఖమంతా విజయమీద కోపముగా మారి

పోయెను. ఎదురుగున్న విజయనుచూచి నీమూలమునసే నాకమల పోయినది. ఛీ! దుర్మార్గురాలా! నా ఎదుటనుంచి తొలగిపో! వెళ్ళు-వెళ్ళు; చెరువులోపడి చచ్చిపో. నీవు లేక పోవుటవల్ల ఈ ప్రపంచమునకు వచ్చిన నష్టమేమి!" అనెను. విజయ వెంటనే లేచి నిలువబడెను. ఆమె హృదయము దుఃఖపూరితమయ్యెను "మీయొక్క అజ్ఞానసారము నేను ఇప్పుడే చెరువులోపడి చనిపోవుటకు సిద్ధముగా నున్నాను. కాని వెళ్ళేముందు ఒక మాట అనెదను. మీరు నేను అందముగా లేనందువల్ల త్రోసివేయుచున్నారు. మీకు దీనికి స్వతంత్రమున్నది. కాని స్త్రీ కురూపియగుటకు ఆమెయా కారణము? నేను ఈశ్వరుని అడుగుదును. నీవు నాకెందుకు అందమివ్వలేదని. మీరు నన్ను వెళ్ళగొట్టండి. చంపివెయ్యండి-కాని మీరు నాకు దేవునితో సమానము. మా హిందూస్త్రీలు పతిని దేవుడనుకొందురు. ఒక అందమైన స్త్రీ కురూపి పతిని ఈ మాదిరిగా చేస్తే సంఘము ఆమెను కులట యంటుంది కాని, కురూపి స్త్రీమీద పురుషుని నిర్దయను చూచి చెప్పేవారు ఎవరులేరు. ఇదే సంఘముయొక్క ధర్మము. ఈమాటలను పోనీండి. మీరు నాయొక్క సర్వస్వము. చచ్చేటప్పుడుకూడా మీయొక్క విచారముతోనే చస్తాను. నేను చచ్చినతరువాత అందమైన కన్యను వివాహం చేసుకొనండి. ఇదే నాయొక్క కోరిక. ఇక నాకు సెలవు."

విజయ వెళ్ళిపోయినది. రమేషు కొంచెముసేపు శిలాప్రతిమవలె కూర్చుండెను. విజయ యొక్క ఒక్కొక్క మాట అతని చెవులలో ప్రతిధ్వనించుచుండెను. అతను పిచ్చివానివలె విజయవెంట వెళ్ళెను. సముద్రము చాలా శబ్దముతో భయంకరముగానుండ రమేషు చేరుకొనేముందుగానే విజయ సముద్రములో దూకెను. రమేషు "విజయా" అని అరచెను. కాని నదియొక్క అలలు విజయను తనలోనికి లాగుకొని పోయెను. వెంటనే రమేషుకు కళ్లు తెరచెను.

కల భంగమయ్యెను, అతను ఇంకను పడుకొ యుండెను. అతని శరీరమంతయు చెమటలుచే తడి ముద్దయ్యెను. అతను పెద్దనిశ్వాసము తీసుకొని అన కొనెను." అబ్బా! ఎంత భయంకరమైనకల! కలలో జయ అన్నమాటలు అతని కర్ణములకు వినవచ్చుచుండెను. అతని హృదయము పశ్చాత్తాపముచే నిం యుండెను. అతను శీఘ్రమే లోపలకి వెళ్ళెను అక్కడ విజయ కమలను హృదయమునకు హత్త కొని నిద్రపోవుచుండెను. రమేషు అరోజే విజ వైపు ఆసక్తితో చూచెను. ఆమె ముఖము మీ అమాయకత్వము చూచి ఆశ్చర్యపడెను. రమేష ఆమెను ఎంత కురూపి అనుకొనెనో ఆమె అం కురూపి కాదు. ఆమె ముఖముమీత ఒకవిధమై శాంతి ప్రజ్వరిల్లుచుండెను. అతను తన నడవడికి పశ్చాత్తాపము చెందెను. అతను కమల చేయి పట్టుకొ చూచెను. ఆమె జ్వరము తగ్గినది. ఆమె గా నిద్రలో నున్నది. కాళ్ళ చప్పుడువిని విజం లేచినది. ఎదుట రమేషునిచూచి భయపడిన రమేషు "విజయా! నన్ను క్షమించు. ఇన్ని రోజు నేను నిన్ను తెలిసికొనలేక పోయితిని. ఇప్పు నా నేత్రములు తెరుచుకొన్నవి. బాహ్య సౌం ర్యంలో నేను తిరుగుచుంటిని. కాని రోజున నేను నీయొక్క లోపల సౌందర్యము చూడగలిగితిని. నేను నీకు అసంఖ్యాక కష్టముల కలిగించితిని. అవన్ని మరచి నన్ను క్షమింపు విజయా! అప్పుడే నాకు శాంతి కలుగును." విజ కొంచెముసేపు ప్రతిమవలె నిలుచున్నది. ఆమె తన చెవులమీద విశ్వాసములేదు. తనయొక్క నీడ కూడా చూడని రమేషే నా ఇట్లా అనుచున్న ఆమెకు ఆశ్చర్యము వేసినది. కాని రమేషు ఆ చేతులను పట్టుకొనిన తరువాత తెలసినది ఇది కాదని. ఆమె కనులలోనుండి ఆనంద భాష్పము రాలినవి. రమేషులో ఈ పరివర్తన ఎట్లు ఆ నది? ఇది ఆమెకు ఇప్పటికికూడా తెలియదు.